# పరిచయం

నేటి సంఘము జాగరూకతతో చదవడానికి ఎఫెసీ పత్రిక యోగ్యమైనది. సంఘము యొక్క స్వభావాన్నీ, క్రీస్తునందు మన పిలుపు యొక్క అసమానతను గ్రహించి అభినందించడానికి వచ్చినప్పుడు, సమత్వం యొక్క దుస్థితి మధ్య మనం నిలిచియున్నట్టు తెలుస్తుంది. నేటి సగటు సంఘ సభ్యుడు సంఘానికి ఎక్కువ విలువ కట్టడు. సంఘంతో ఏ విధమైన పొత్తు లేకుండ 81 శాతం అమెరికన్స్ తమ సొంత మత సంబంధమైన భావాలు కలిగియుంటారు.[1] వారి జీవితానికి సంఘం అనేది ముఖ్యం కాదు. అట్టి భావనవలన వారికి ఏ సమస్య లేదు. ఈ భావన అనేకమంది క్రైస్తవుల మనస్సుల్లోనికి ఎక్కింది. దీనితో వారికి సంఘం యొక్క కళ తగ్గినట్టయ్యింది.

ఎఫెసీయులకు వ్రాసిన పత్రికకు మన శ్రద్ధను యివ్వవలసిన మరో కారణం, ప్రభువు సంఘం యొక్క స్థానిక కూడికల్లో ఎక్కువ భాగం లోక వ్యవహారాలలోనికి దిగాయి. సంఘాన్ని గూర్చిన దేవుని ఉద్దేశం విస్మరింపబడింది. తన సంఘం ఎలాగుండాలని దేవుడు కోరుకుంటున్నాడో చూడడానికి, బైబిలును పరిశోధించడానికి బదులు, సంఘం కొరకు తాము కోరుకున్న రూపమివ్వడానికి కొందరు ఉద్దేశం కలిగియున్నారు. మత సంబంధం కాని సమాజం యొక్క "అవసరతలు," "సంబంధాలు" అధికంగా విస్తరింప జేస్తూ, ఉద్దేశము, పని నిర్వసింపబడే సంస్థగా దాన్ని మార్చడం జరుగుతుంది. వ్యతిరేకార్థమిస్తున్నట్టుగా మార్కెట్ పరిశీలన, "అవసరతలు," "మదింపు" క్రైస్తవులను ఆకర్షించే కార్యక్రమముల అభివృద్ధి అనేవాటిని స్థానిక సంఘాలు చేపట్టినా, తమ ప్రాధాన్యతల జాబితాలో, జనులు సంఘాన్ని అత్యంత ఉన్నత స్థాయిలో నిలిపేది లేదు.

నిశ్చయంగా, సంఘం కొరకైన ప్రేమను, అభినందనను క్రైస్తవులందరు పోగొట్టు కున్నారని దీని భావం కాదు. ప్రభువు సంఘం యొక్క స్థానిక సమాజాలన్నీ మత సంబంధం కాని మార్గంలోనికి తిరిగాయని చెప్పనుద్దేశింపలేదు. స్థానిక సంఘాలన్నీ తమ ప్రత్యేకతను కోల్పోలేదు. అయితే సంఘముకొరకు, ఆయన ప్రజలకొరకు దేవుని మనస్సులో నిజంగా ఏమి ఉందో దానిని పోగొట్టుకునే అపాయాన్ని క్రైస్తవులందరు, స్థానిక సంఘాలన్నీ ఎదుర్కొంటున్నాయి. సంఘమంటే ప్రజలు విమోచింపబడిన ప్రజలని ఎఫెసీయుల పత్రిక గుర్తు చేస్తుంది. సంఘము దేవుని నూతన మానవత. ఈ మహిమను ఎఫెసీయుల పత్రిక స్థిరపరచుతోంది. సంఘము యొక్క స్వభావము అద్భుతమైన నూతన మానవత్వంగా పౌలు యొక్క వర్ణన అందులో చేర్చబడింది. క్రీస్తు ద్వారా దేవుడు కొనివచ్చిన నూతన మానవత్వంగా జీవించాలని క్రైస్తవులకు అతడు పిలుపునిచ్చాడు.

క్రొత్త నిబంధన పత్రిక వద్దకు మనం ఎప్పుడు వచ్చినా, అయిదు ప్రాథమిక ప్రశ్నలకు మనం జవాబు చెప్పవలసియుంటుంది: (1) పత్రిక వ్రాసిందెవరు? (2) ఉత్తరం (పత్రిక)

వ్రాయబడిందెవరికి? (3) అది ఎప్పుడు వ్రాయబడింది? (4) అది ఎందుకు వ్రాయబడింది? (5) అందులోని ప్రాథమిక సందేశమేమి? ఎఫెసీయుల పత్రిక మనం చదువకముందు, దేవుని నూతన మానవత్వాన్ని గూర్చి అది ఏమి చెప్పిందో వినకముందు, ఈ ప్రశ్నలను గూర్చి ఆలోచింపవలసిన అవసరం ఉంది.

## లేఖికుడు

ఎఫెసీయుల పత్రికలోని మొదటి వచనమే లేఖికుని గుర్తు చూపుతుంది: "దేవుని చిత్తమువలన క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలు ఎఫెసులోనున్న పరిశుద్ధులును క్రీస్తుయేసునందు విశ్వాసులునైనవారికి శుభమని చెప్పి వ్రాయునది: మన తండ్రియైన దేవునినుండియు ప్రభువైన యేసుక్రీస్తునుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక" (1:1, 2). తమ్మును తాము పరిచయం చేసికొంటూ ఉత్తరాలు వ్రాయడం మొదటి శతాబ్దపు లేఖికులకు సహజమైయుంది. పౌలు అదే పద్ధతిని అనుసరించాడు.

ప్రభువు తన పన్నిద్దరు శిష్యులకిచ్చిన పేరును (బిరుదును) పౌలు కూడా తనకు తగిలించుకున్నాడు (లూకా 6:12, 13). అతడు "అపొస్తలుడు" (గ్రీకు: *apostolos*), ప్రత్యేకంగా ఏర్పరచుకొని అధికార పూర్వకమైన సందేశాన్ని అందించడానికి పంపబడిన వాడు. పౌలు వ్రాసిన దాని వెనుక ఆ అధికారముంది. అది కేవలం పౌలు యొక్క ఉద్దేశాలు, తలంపులు లేక సలహాలకు అధిగమించినదైయుంది. అతని సందేశం అతనిలో ఉద్భవించింది కాదు. పౌలు యొక్క సందేశం అతనికి ప్రభువైన యేసుక్రీస్తువలన యివ్వబడింది. అతని రచనలు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆదేశాలుగా, మాటలుగా స్వీకరింపబడవలసియుంటుంది.

అతని అపొస్తలత్వము తాను కావాలని కోరుకున్నది కాదన్న విషయం తన పాఠకులు తెలిసికోవాలని అతడు కోరుతున్నాడు. ఆ స్థితికొరకు అతడు ధరకాస్తు పెట్టుకోలేదు. ఏ సంఘము అతనిని ఆ పనికి నియమించనూ లేదు. సాధ్యమయ్యే అత్యంతమైన ఉన్నత అధికారంపై ఆధారపడే అతడు అపొస్తలుడుగా చేయబడ్డాడు. తండ్రియైన దేవుని చిత్తంవలన యేసుక్రీస్తు నియమించడంవలన అతడు అపొస్తలుడయ్యాడు.

ఎఫెసీయులకు వ్రాసిన పత్రికను మనం చదువునప్పుడు, పరిశుద్ధమైన భూమిమీద నిలిచియున్నవారమైనట్లు మనలను మనమే చూచుకోవాలి. మనం చదివే మాటలు కేవలం మర్త్యుడైన మనుష్యుని మాటలు కావు. అవి దేవుని మాటలు. అపొస్తలుడైన పౌలు వ్రాసిన మాటల ద్వారా దేవుడు మనతో మాట్లాడతాడు.

## పొందినవారు

ఈ రచన, "ఎఫెసులోనున్న పరిశుద్ధులును క్రీస్తుయేసునందు విశ్వాసులైనవారికి" వ్రాయబడింది. తన పాఠకులను గూర్చి పౌలు ఏమని చెప్పాడో గమనించు.

మొదటిగా, వారు "పరిశుద్ధులు" (గ్రీకు: *hagios*). వీరు యితరులకంటే పైగానున్న

ప్రత్యేక తరగతికి చెందిన క్రైస్తవులు కారు. పరిశుద్ధులనేవారు నియమాలను దాటి పరిశుద్ధతగల చిన్న గుంపుగా ఉన్న అసాధారణమైన క్రైస్తవులేమీ కారు. "పరిశుద్ధుడనేది" ప్రతి క్రైస్తవునికి వర్తించే బిరుదైయుంది. దేవునికి చెందేలా వేరుచేయబడిన అతడు/లేక/ఆమెయై ఉన్న ప్రతి దేవుని బిడ్డయు పరిశుద్ధుడే. ఈ పదము మొదటిసారిగా ఇశ్రాయేలు జాతీయ రాజ్యాన్ని వర్ణించడానికి ఉపయోగింపబడింది. ఇశ్రాయేలు, "పరిశుద్ధ జనము." క్రీస్తు ద్వారా దేవునికి చెందిన ప్రజలందరు నేడు ఈ పదంలో చేర్చబడ్డారు. క్రీస్తునందు దేవుని నూతన మానవ జాతి యిప్పుడు "దేవుని ఇశ్రాయేలై"యుంది (గలతీ. 6:16).

రెండవదిగా, వారు "విశ్వాసులైనవారు" (గ్రీకు: *pistos*). మరో మాటల్లో చెప్పాలంటే, ప్రభువైన యేసుక్రీస్తునందు తను నమ్మిక ఉంచినవాడైయున్నట్టు పౌలు భావిస్తున్నాడు. అవిశ్వాసులకు భిన్నంగా, వారు క్రీస్తునందు విశ్వాసులైనవారు.

మూడవదిగా, వారు "క్రీస్తుయేసునందున్నవారు." కీలకమైన ఈ పద ప్రయోగం, ఎఫెసీ పత్రికలోని తొలి వచనంలో కన్పిస్తుంది. దేవుని నూతన మానవ జాతి యొక్క ఉనికి, మరియు జీవిత అనుభవాలు "క్రీస్తునందే" ఉన్నాయి. "క్రీస్తునందు" ఉండడమంటే ద్రాక్షావల్లియందు తీగలుగా, శరీరమందు అవయవములుగా ఆయనతో ఏకమై ఉండడమే. క్రైస్తవులు క్రీస్తునందు తమ నమ్మికయుంచి, ఆయనయందు తమ నమ్మికను కనుపరచే జీవితాలను జీవించ ప్రయత్నించువారైయున్నారు.

చివరిగా, దీనిని పొందినవారు "ఎఫెసులో ఉన్నారు." ఎఫెసు అనేది – ఆసియా అనే రోమా రాష్ట్రానికి ముఖ్య పట్టణమైయుంది. అది బహు పెద్దదియు సందడిగా ఉండే వర్తకపు ఓడరేవునైయుంది. అర్తమి అనే విగ్రహారాధనకు సంబంధమైన దేవతారాధనకు కూడా అదే కేంద్రమైయుండేది. దాని ఘనతకొరకు నిర్మింపబడిన గుడి ప్రపంచపు ఏడు వింతలలో ఒకటిగా నేటికిని భావింపబడుతూ ఉంటుంది.

తన రెండవ సువార్త ప్రయాణంలో పౌలు ఎఫెసును క్లుప్తంగా దర్శించి వెళ్లాడు (అపొ. 18:18–21). తన మూడవ సువార్త ప్రయాణంలో రెండు సంవత్సరాలకంటె ఎక్కువ కాలం పౌలు అక్కడ తిష్టవేశాడు. సమాజ మందిరంలో మూడు నెలలపాటు ఉపదేశించినమీదట, అతడు బయటకు త్రోసివేయబడ్డాడు. గనుక తురన్ను అనే ఒకని పాఠశాలలో పౌలు తన ఉపదేశ కార్యక్రమాన్ని కొనసాగించాడు (అపొ. 19:8, 9). గుడారాలు కుట్టువానిగా పౌలు అక్కడ తనను తాను పోషించుకున్నాడు. అతని సందేశాన్ని గూర్చిన సమాచారం ఆ ప్రాంతమంతటిలో వ్యాపించింది (అపొ. 19:10). అద్భుతాలు జరిగాయి. పౌలు యొక్క చేతి గుడ్డలు, నడికట్లు రోగులను స్వస్థపరచడానికి వినియోగించ బడ్డాయి (అపొ. 19:11, 12). యేసు నామమున దయ్యములు వెళ్లగొట్టబడ్డాయి. యూదుల్లోని మంత్రకారులు కూడా అలా చేయ ప్రయత్నించారు (అపొ. 19:13–16). విగ్రహ సంబంధులైన మంత్రకారులు మార్పునొంది, తన గారడీ విద్యకు సంబంధించిన పుస్తకాలను తగలబెట్టారు (అపొ. 19:18–20). దేమేత్రి అనే కంచు విగ్రహముల పనివాడు, తమ వృత్తికి నష్టం కలిగిందని, పౌలు సువార్త విజయం తమ రాబడిని దెబ్బతీసిందని పట్టణంలో పెద్ద అల్లరి రేపాడు. అర్తమి దేవి బొమ్మల అమ్మకం బాగా పడిపోవడం పౌలు ప్రకటించిన సువార్తవలన జరిగింది (అపొ. 19:23–41). ఇది,

కడకు పౌలు ఎఫెసును విడిచిపోయేలా చేసింది. అయితే సంఘం అక్కడ బాగా స్థిరపరచ బడక ముందు కాదు.

పౌలు ఎఫెసును మరెన్నడు సందర్శించలేదు. అయితే యెరూషలేముకు వెళ్లే మార్గంలో, మిలేతు అనే ఓడరేవు పట్టణంలో అతడు ఎఫెసు పెద్దలను కలుసుకుంటాడు (అపో. 20:13–38).

“ఎఫెసు వద్ద” అనే పేరు బహు ముందటి చేతి ప్రతులలో లేదన్న సంగతి గమనించాలి. ఇది కేవలం ఎఫెసుకు మాత్రమే గాకుండ, చిన్న ఆసియాలో ఉన్న స్థానిక సంఘములన్నింటిలో త్రిప్పడానికి ఉద్దేశింపబడిందని కొందరు అభిప్రాయపడ్డారు. పౌలు ఎఫెసులో ఉన్న కాలంలో తాను ఎరిగియున్నవారికి నమస్కారాలు తెలిపే సహజమైన పద్ధతి కూడా ఎఫెసీ పుస్తకంలో లోపించింది. సాధారణమైన అనుభవాల్లో వేటిని కూడా ఈ రచన ప్రస్తావించదు. పౌలు యొక్క యితర పత్రికలలో మనకు ఎదురుపడే వ్యక్తులను గూర్చిన ప్రస్తావనయూ యిందులో కన్పించదు. వీటిని బట్టి ఆలోచిస్తే ఎఫెసీయులకు అనేది ఆయా స్థానిక సంఘాలలో ప్రసారానికి ఉద్దేశింపబడిందనే ఆలోచనకు మొగ్గు చూపుతుంది. ఏదియెలాగున్నా, యింతకు, భౌగోళిక గమ్యం (పాఠకులు) ఎవరైయున్నా, దాని ప్రాథమిక సందేశంలో ఏ మార్పు ఉండేది లేదు. ఆ పత్రిక యొక్క సందేశం సంఘం ఉన్న ప్రతి స్థలానికి సర్వకాలికంగా అనుగ్రహింపబడింది.

## కాలం

తాను ఖైదీగా ఆ ఉత్తరం వ్రాస్తున్నట్టు పౌలు ముమ్మారు ప్రస్తావించాడు (3:1; 4:1; 6:20). ఇది చెర పత్రికలలో ఒకటైయున్నట్టు దీర్ఘకాలంగా భావించబడుతుంది (ఎఫెసీ, ఫిలిప్పీ, కొలస్సీ, మరియు ఫిలేమోను – అనేవి). ఈ ప్రత్యేకమైన చెరసాల రోములో (క్రీ. శ. 60–62) అని నమ్మడానికి మంచి కారణం ఉంది. రోములో పౌలు రెండు సంవత్సరాలు ఖైదీగా ఉన్నాడు (అపో. 28:16–31) పైగా, ఆది సంఘంనుండి 18వ శతాబ్దంవరకు – చెర పత్రికలకు రోము ఆరంభ స్థలమైనట్టు ఎల్లప్పుడు ఊహించబడేది.

ఎపఫ్రా పౌలును దర్శించి, కొలస్సీ సంఘంలో ఉన్న తొందరపరచే వార్తలను అపొస్తలునికి అందిస్తాడు. అబద్ధ బోధకులు సంఘాన్ని పాడు చేస్తున్నట్టున్నారు. గనుక పౌలు కొలస్సయులకు ఒక పత్రికను వ్రాశాడు. ఫిలేమోనుకు ఉండిన ఒనేసీము అనే బానిసకు అది సంబంధించినది. అతడు సువార్తకు లోబడ్డాడు. గనుక అతడు తిరిగి తన యజమానుని వద్దకు పంపబడ్డాడు. ఎఫెసీయులకు కూడా యిదే సమయంలో వ్రాయబడింది. అది ఎఫెసు సంఘానికే కావచ్చు, లేదా రోము యొక్క రాష్ట్రంగా ఉండిన ఆసియాలోని పొరుగు సంఘాలకే కావచ్చు. ఈ మూడును తుకికు అనే పౌలు యొక్క “ప్రియసహోదరుడును ప్రభువునందు నమ్మకమైన పరిచారకు”నిచే పంపబడ్డాయి (6:21). ఫిలిప్పీయులకు అదే చెరకాలంలో వేరే సందర్భంలో రోమునుండి వ్రాయబడినట్టుంది.

## ఉద్దేశం

ఎఫెసీయుల పత్రికను చదువుతూ పోతుంటే, రెండు ప్రధానమైన ఉద్దేశాలు మనకు గోచరమౌతాయి. మొదటిగా, సంఘం యొక్క స్వభావాన్ని పౌలు వివరించగోరాడు. అది దేవుని నూతన మానవత్వమైయుందని, దాని ఆరంభం, యూదులు, అన్యజనులతో కూడిన దాని కూర్పును అతడు చూపింపనుద్దేశించాడు (1–3 అధ్యాయాలు). రెండవదిగా, దేవుని నూతన మానవత్వం సరిగా ప్రవర్తించాలని పౌలు కోరాడు (4–6 అధ్యాయాలు), క్రీస్తు శరీరంలో ఏకత్వానికి అత్యంత ప్రాముఖ్యత యివ్వబడింది (4:1–16), దైనిక జీవితంలో దైవ భక్తిని తీక్షణంగా వెంటాడాలి (4:17–6:9), మార్గమంతటిలో అపవాది యొక్క ప్రతిఘటనను జాగరూకతతో ఎదురు చూస్తూ ఉండాలి (6:10–20). (పుస్తకం యొక్క పూర్తి సంక్షిప్త వర్ణన – 7వ పేజీలో కన్పిస్తుంది.)

## సందేశం

ఎఫెసీ పత్రిక యొక్క ప్రధాన చర్చనీయాంశం ఈ క్రింది వచనాలలో అమర్చబడింది:

> ... ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను ... దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి ... (2:15బి, 16; 3:10, 11).

పాతదాని మధ్య దేవుని నూతన మానవత్వాన్ని సృజించడానికి గాను, క్రీస్తుయేసు ద్వారా రక్షించే దేవుని కార్యంపై దీని ప్రధాన సందేశం కేంద్రీకృతమైయుంది. "క్రైస్తవ సిద్ధాంతాన్ని, క్రైస్తవ బాధ్యతను, క్రైస్తవ విశ్వాసాన్ని, క్రైస్తవ జీవితాన్ని, క్రీస్తుద్వారా దేవుడు జరిగించిన దానిని, తత్ ఫలితంగా మనం ఏమైయుండాలి, ఏమి చేయాలి అనేవాటిని" ఈ పత్రిక మిళితం చేస్తుంది.[2]

## ముగింపు

వ్యక్తిగతంగా క్రైస్తవులకును, ప్రభువు సంఘం యొక్క సమాజాలకును ఎఫెసీ పత్రిక ఎంత ప్రాముఖ్యమయ్యిందో ఆలోచించు! దేవుని నూతన మానవత్వం – అనే సంఘం యొక్క స్వభావాన్ని, ప్రాముఖ్యతను వివరించడంలో యిది అతి శ్రేష్ఠమైన పుస్తకమై యుంటుంది. ఎఫెసీ పత్రిక యొక్క పఠనాన్ని జనులు మూడు విధాలుగా సమీపించవచ్చు:

చాలా కాలం క్రింద ఉన్న ప్రజలకు వ్రాయబడిన ఉత్తరంగా ఎఫెసీ పత్రికను కొందరు చదువుతారు, అందును బట్టి నేటి క్రైస్తవులకు అందులో యివ్వబడిన సందేశాన్ని

వారు పోగొట్టుకుంటారు. అలా చదవడంవలన ప్రస్తుతానికి తగిన సమకాలిక సంబంధం ఏమీలేని ప్రాచీన పత్రికయే అంతకంటె మించి ఎఫెసీ పత్రిక చదవబడదు. ఈ విధంగా మనం దాన్ని చేరినట్టయితే, దాని సందేశాన్ని తీక్షణంగా తీసికొనే వీలుండదు సరిగదా, దానితో మనం విసుగుచెందే వీలుకూడ ఉంటుంది.

ఇతరులు ఎఫెసీ పత్రికను సిద్ధాంతపరమైన విధానంగా చదువుతారు, అందువలన, అందులోని నేటి క్రైస్తవుల కొరకైన సగం సందేశాన్ని వారు పోగొట్టుకుంటారు. సంఘాన్ని గూర్చియు, దేవుని రక్షణ సంకల్పాన్ని గూర్చియు కొంత ప్రాథమిక దైవతత్వ శాస్త్రాన్ని అది తెలియజేస్తుంది. ఎఫెసీ పత్రికను కేవలం సిద్ధాంతపరమైన ఒక మూల గ్రంథంగా మాత్రమే ఎంచి, అది ప్రసాదించే అభ్యాసపు వర్తింపులను అలక్ష్యం చేసినట్టయితే, అందులో మనం సగం వర్తమానాన్ని మాత్రమే పొందుతాం. ఆ పుస్తకంలోని ఒక ప్రధానమైన గురిని అంటే, దేవుని నూతన మానవత్వంలో పాలుపంపులుగల ప్రజలుగా మన జీవితాలను మార్చుకొనడంలో తప్పిపోయేలా ఈ విధానం చేస్తుంది.

దేవుని వద్దనుండి మనకు ప్రసాదింపబడిన సందేశంగా ఎఫెసీ పత్రికను చదువుదాం. ఈ విధంగా ఎఫెసీ పత్రికను మనం సంధించాలని దేవుడు కోరుతున్నాడు. అది దేవుని వాక్యం. ఈ స్వభావ లక్షణంతో మనం దాన్ని సమీపించినట్టయితే, మార్పుచెందిన ప్రజలంగా మనం రూపొందుతాం. దేవుడు కోరేది అదే. నీకు అదే జరగాలని నా ప్రార్థనయై ఉంది. అద్భుతమైన ఈ పుస్తకం గుండా నీ ప్రయాణాన్ని ఆరంభిస్తుండగా, దేవుడు నిన్ను ఆశీర్వదించును గాక!

---

సూచనలు

[1]Robert Bellah, *Habits of the Heart* (New York: Harper and Row, 1985), 221. [2]John R. W. Stott, *The Message of Ephesians: God's New Society*, The Bible Speaks Today, gen. ed. John R. W. Stott (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1979), 25.